www.dainamicnews.com

శుభోదయం

డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.

డైనమిక్

CELL : 96523 03089

తెలంగాణ- ఏపి | సంపుటి : 1 | సంచిక : 175 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | మంగళవారం 27 అక్టోబర్ 2026 | వెల : 4/-

తుమ్మిడిహెట్టికి అభ్యంతరం లేదు..

కమిటీ వేయండి

- తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర సీఎం సానుకూలం!
- ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టికి ఓకే: ఫడణవీస్
- అధికారుల కమిటీతో సమగ్ర అధ్యయనానికి ప్రతిపాదన
- 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి తెలంగాణ ప్రతిపాదన
- ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రాజెక్టు ప్రయత్నాలు
- ముంపు భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సంసిద్ధత
- ఆదిలాబాద్ గిరిజనుల అభివృద్ధికి ప్రాజెక్టు కీలకం: రేవంత్
- సాంకేతిక, పర్యావరణ అంశాల పరిశీలనకు మహారాష్ట్ర మొగ్గు
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఫడణవీస్‌కు ఆహ్వానం

హైదరాబాద్

తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశంపై ముంబయి వేదికగా తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశం జరిగింది. తెలంగాణ నీటి అవసరాలు, వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రను కోరారు. తమ రాష్ట్రంపై ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి గతంలో కుదిరిన ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు తమకు అభ్యంతరం లేదని, - మిగతా3లో



రక్షణ రంగానికి భారీ బూస్ట్

- రూ. 2.12లక్షల కోట్లతో డ్రోన్స్, గన్స్, హెలికాప్టర్స్ కొనుగోలు
- రక్షణ దళాల ఆధునికీకరణకు కేంద్రం ఆమోదం
- సైన్యం కోసం డ్రోన్లు, గన్ సిస్టమ్స్, హెలికాప్టర్ల కొనుగోలు
- సరిహద్దుల్లో నిఘా, వైమానిక దాడుల నిరోధక సామర్థ్యాలకు బలోపేతం
- నౌకాదళం కోసం క్షిపణి నిరోధక వ్యవస్థలు, ఆధునిక పరికరాలు
- వైమానిక దళం కోసం హెలికాప్టర్లు, వాతావరణ రాడార్ల కొనుగోలు
- స్వదేశీ రక్షణ పరిశ్రమలకు ప్రాధాన్యం.. 82 శాతం కొనుగోళ్లు దేశీయంగానే

మాకూ కావాలి

ఓ జాబ్ కార్డు!

- జాబ్ కార్డుల కోసం గ్రామీణుల దరఖాస్తులు
- కరవు పరిస్థితుల్లో ఉపాధి పనులకు పెరిగిన డిమాండ్
- కొత్త కార్డుల కోసం 2.25 లక్షల కుటుంబాల దరఖాస్తులు
- ఇప్పటివరకు 39,188 కుటుంబాలకు కార్డుల జారీ
- గిరిజన కుటుంబాలకు ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వ ఆదేశాలు
- ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ నియామకానికి చర్యలు
- వర్షాభావంతో వ్యవసాయ పనులకు దూరమైన కూలీలు
- ఉపాధి హామీ పనుల్లో అదనంగా 95 రకాల పనులు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

- జ్ఞానేశ్ కుమార్ కోసం మోదీ సర్కార్ అన్ని రకాల ఎత్తుగడలు వేస్తోంది
- జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణగా మోదీ సర్కార్ ఎత్తుగడలు: ఖర్గే
- ఓటరు జాబితాలపై పారదర్శకత ఏదీ?
- సీఈసీ రాజీనామా సహా మూడు డిమాండ్లు
- ఎస్ఐఆర్ నిలిపివేయాలని కాంగ్రెస్ పట్టు
- నవంబర్ 1న ఢిల్లీలో భారీ సభకు పిలుపు
- ధరల పెరుగుదలపై మోదీ సర్కార్‌పై విమర్శలు
- ఉల్లిపాయలు, చక్కెర ధరల పెరుగుదలపై ఆగ్రహం

దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యానికి పెద్దపీట

- బ్రిక్స్ దేశాల పార్లమెంటరీ సంబంధాల బలోపేతానికి భారత్ కృషి
- ప్రపంచ సవాళ్ల పరిష్కారానికి చర్చలు, దౌత్యమే మార్గం
- పార్లమెంటరీ వ్యవస్థలో ఆవిష్కరణలు, సంస్కరణలకు ప్రాధాన్యం
- ప్రజాస్వామ్య సంస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం అవసరం
- అంతర్జాతీయ సహకారంపై చర్చలకు బ్రిక్స్ ఫోరమ్ వేదిక
- సభ్య, భాగస్వామ్య దేశాల ప్రతినిధుల హాజరు

సభ్య దేశాల ప్రతినిధులతో ప్రధాని మోదీ భేటీ

హేట్ స్పీచ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

BHARAT RASHTRA SAMITHI
BRS
భారత రాష్ట్ర సమితి

- భావప్రకటన, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగే ప్రమాదం
- బిల్లులోని పదాలకు స్పష్టమైన నిర్వచనాలు లేవు
- రాజకీయ విమర్శలపైనా కేసులు పెట్టే అవకాశం
- అరెస్టు అధికారాల దుర్వినియోగంపై బీఆర్ఎస్ ఆందోళన
- బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణకు 30 రోజుల గడువు ఇవ్వాలి
- తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో బిల్లు అందుబాటులో ఉంచాలి

క్రిమినల్స్ నడిపే పార్టీ బీజేపీ

- రాహుల్‌కు కోర్టులో ఊరట
- తీర్పును స్వాగతించిన కాంగ్రెస్
- గాంధేయ మార్గంలో బీజేపీపై పోరు
- ఫిర్యాదుదారుడి అర్హతపై అభ్యంతరం
- ఎనిమిదేళ్ల కేసుకు ముగింపు
- అమిత్ షాపై వ్యాఖ్యలతో వివాదం
- కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

తెలంగాణలో వడ్లకు

రికార్డు ధర

- క్వింటాల్‌కు రూ. 5,000 దాటిన రేటు!
- తెలంగాణలో వడ్లకు రికార్డు స్థాయిలో ధరలు
- కేసముద్రం మార్కెట్‌లో క్వింటాలు జై శ్రీరామ్ వడ్లు రూ. 5,016
- సాగు తగ్గడం, పొరుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడమే కారణం
- ప్రభుత్వ మద్దతు ధరను మించిపోవడంతో పౌరసరఫరాల శాఖకు సవాల్
- రిటైల్ మార్కెట్‌లో కిలో బియ్యం ధర రూ. 100కు చేరిక

హైదరాబాద్

తెలంగాణ రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ సిరుల పంట పండిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో వరి ధాన్యానికి ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో ధర లభిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో 'జై శ్రీరామ్' రకం వడ్లు ఏకంగా క్వింటాలుకు రూ. 5,016 పలికి ఆల్ టైమ్ రికార్డు సృష్టించాయి. రాష్ట్రవ్యాప్తంగా నల్గొండ, కరీంనగర్, ఖమ్మం వంటి జిల్లాల్లో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 3,000 నుంచి రూ. 3,500 వరకు ధర లభిస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు గతేడాదితో - మిగతా3లో

సర్ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నాం

- ఫారం-6ను సవరించలేదు'.. సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్
- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్ణయాలన్నీ ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవంగా తీసుకున్నారు
- ఫారం- 6 ను కూడా సవరించలేదని వివరణ..
- అభిప్రాయాలు, ఆలోచనలన్నీ తుది నిర్ణయాలు కావు!

నరసింహులగూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య వినతి

నరసింహులగూడెం, అక్టోబర్ 26 (శుభోదయ డైనమిక్ వార్త):
సూర్యాపేట జిల్లా మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను తొలగించేందుకు గతంలో ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని గ్రామ సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. గతంలో నడిచిన రెండు మార్గాల్లో మొత్తం ఏడు ట్రిప్పులను యథావిధిగా ప్రారంభించాలని కోరారు. కోదాడ నుంచి నరసింహులగూడెం, నడిగూడెం, జగన్నాథపురం మీదుగా మోతే వరకు నడిచే బస్సు సర్వీసులో గతంలో ప్రతిరోజూ నాలుగు ట్రిప్పులు ఉండేవని, అలాగే కోదాడ నుంచి నరసింహులగూడెం మీదుగా మోతీ వరకు నడిచే మార్గంలో మూడు ట్రిప్పులు కొనసాగేవని తెలిపారు. ప్రస్తుతం ఈ సర్వీసులు నిలిచిపోవడంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రైతులు, ఉద్యోగులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
బస్సులు లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, రైతులు వ్యవసాయ అవసరాల కోసం పట్టణాలకు చేరుకునేందుకు, వృద్ధులు వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి రావడంతో ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, గతంలో మాదిరిగా నాలుగు, మూడు ట్రిప్పుల చొప్పున మొత్తం ఏడు ట్రిప్పులను త్వరగా పునరుద్ధరించాలని



సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు.

చిలుకూరులో పోస్టల్ సేవలపై గ్రామస్థుల అసంతృప్తి విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆరోపణలు

శుభోదయ డైనమిక్ చిలుకూరు అక్టోబర్ 26
చిలుకూరు గ్రామంలో పోస్టల్ సేవల నిర్వహణపై గ్రామస్థుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామానికి రావాల్సిన పోస్టులను సకాలంలో పంపిణీ చేయకపోవడం, పాసుపోర్టు, లైసెన్సు, వెహికల్ ఆర్సీ, ఆధార్, ఎటిఎం కార్డు వంటి అత్యంత ముఖ్యమైన పోస్టులు సైతం రోజుల తరబడి ఆలస్యంగా అందుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అవసరమైన పత్రాలు, ముఖ్యమైన సమాచారం సమయానికి అందక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా, కొంతమంది ఉద్యోగులకు బదులుగా మరికొందరు విధులు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులు కూడా అందుతున్నట్లు సమాచారం. పోస్టల్ సిబ్బందిని ఈ విషయమై ప్రశ్నించినప్పుడు జీతాలు సక్రమంగా అందడం లేదని సమాధానాలు చెబుతున్నట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. అయితే, సిబ్బంది వేతనాల సమస్య ఏదైనా ఉన్నప్పటికీ ప్రజలకు అందించాల్సిన సేవల్లో జాప్యం జరగకూడదని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పోస్టుల పంపిణీలో జాప్యం లేదా నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలకు సమయానికి సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరిస్తే సామాన్య ప్రజలే నష్టపోవాల్సి వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి, చిలుకూరు పోస్టల్ సేవలను గాడిలో పెట్టి, భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులకు తావులేకుండా చర్యలు తీసుకుంటారా?

లేక గ్రామస్థుల ఇబ్బందులు ఇలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యడవల్లి అరుణ్ మాదిగ

నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్ నేరేడుచర్ల మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్ఎఫ్ (మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షులు మిడతపల్లి శీను మాదిగ ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా నాయకులు యడవల్లి అరుణ్ మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ మాదిగ జాతి అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసి, ఎస్సీ వర్గీకరణ ఫలాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వర్గీకరణ ఫలాలను మాదిగ, ఉపకులాల విద్యార్థులు అందిపుచ్చుకునేలా ఉన్నత చదువులు చదవాలని, ఎవరూ మధ్యలో చదువు మానేయవద్దని సూచించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొనే

సమస్యలను ఎంఎస్ఎఫ్ కమిటీ దృష్టికి తీసుకురావాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేసేలా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు.

ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక
అనంతరం ఎంఎస్ఎఫ్ పెంచికల్ దిన్న గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా సిద్ధపంగా సంజయ్, ప్రధాన కార్యదర్శిగా యడవల్లి చింటూ, అధికార ప్రతినిధిగా అమరవరపు వంశీ, సహాయ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎన్. సోమయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, సైదులు, భరత్, తరుణ్, గోపి, చిన్న చింటూ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై రోల్ అబ్జర్వర్ సమీక్ష

ఫారాల పరిశీలనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలి

అధికారులకు సూచనలు చేసిన రోల్ అబ్జర్వర్ దేవసేన

సూర్యాపేట బ్యూరో,శుభోదయ డైనమిక్ వార్త సూర్యాపేట జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని రోల్ అబ్జర్వర్ దేవసేన అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.

దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి
జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, ఓటర్ల నుంచి స్వీకరించిన ఫారాల పరిశీలన, ధ్రువీకరణ పత్రాల తనిఖీ, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని, వివరాల ధ్రువీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సూచించారు.

పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి
ఫారాల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేయడంతోపాటు సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని దేవసేన ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటిస్తూ, ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్వో ప్రేమ్ రాజ్, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, సీ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించాలి

పీఎం రహత్, రహవీర్ పథకాలపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష

సూర్యాపేట బ్యూరో,శుభోదయ డైనమిక్ వార్త రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందించి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రహత్, రహవీర్ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి సంబంధిత శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.పీఎం రహత్ పథకం ద్వారా ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అత్యవసర సమయంలో 112 లేదా 108 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో 38 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను గుర్తించినట్లు వెల్లడించారు.ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వారికి రహవీర్ పథకం కింద నిబంధనల ప్రకారం రూ.25 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందిస్తారని తెలిపారు. ఈ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని, వాహనదారులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, సంబంధిత శాఖల అధికారులు, వైద్యులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణలో రక్తదాన శిబిరం

ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో 150 మందికి పైగా రక్తదానం

సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్ పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ సభ్యులు, స్థానిక పౌరులు కలిపి 150 మందికి పైగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయాల్లో క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు రక్తం ఎంతో అవసరమని తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాసేవలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం సంతోషకరమన్నారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఉపయోగపడేలా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కూడా రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు.పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజలు గుర్తించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు నరసింహాచారి, రవి, సీఐలు రాజశేఖర్, నాగేశ్వరరావు, వెంకటయ్య, రామారావు, శివకుమార్, ఆర్ఐలు ప్రవీణ్ కుమార్, జానయ్య, పోలీసు సంఘం అధ్యక్షుడు రమేష్, శంకర్ నాయక్, కార్యదర్శి కిరణ్, పోలీసు సంఘం సభ్యులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, స్థానిక పౌరులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రిమినల్స్ నడిపే పార్టీ బీజేపీ

పరువు నష్టం కేసులో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఊరట లభించడంతో బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది కాంగ్రెస్. బీజేపీని నేరస్థులు నడిపే పార్టీగా అభివర్ణించింది. గాంధేయ మార్గంలో పోరాడి, ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఓడిస్తామని పేర్కొంది. బీజేపీ నేత అమిత్ షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు నిర్దోషిగా సోమవారం ఉదయం ప్రకటించగా, ఆ తీర్పును కాంగ్రెస్ స్వాగతించింది. నిజం గెలిచిందని పేర్కొంది. బీజేపీ అధికారంలోకి రావడానికి నేరాలకు పాల్పడిన వారిని ప్రోత్సహిస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. ఆ పార్టీని ఓడించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అయితే ఆ పోరాటం హింసకు తావులేకుండా మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే సాగుతుందని చెప్పారు. ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఎదుర్కొంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 2018లో చేసిన వ్యాఖ్యల్లో పరువు నష్టం కలిగించే అంశం లేదని కోర్టు స్పష్టం చేసిందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. అమిత్ షాను వ్యక్తిగతంగా కించపరచాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని రాహుల్ తరపున హాజరైన న్యాయవాది వాదించారు. "ఈ కేసులో రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యారు. ఫిర్యాదుదారునికి దావా వేసేందుకు చట్టపరమైన అర్హత లేదని కోర్టు నిర్ధారించింది. రాహుల్ గాంధీ నిర్దోషిగా తేలడం పట్ల ప్రస్తుతం మా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాం. తీర్పు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించలేదు. ఈ కేసును

మహర్షి వాల్మీకి ఆదర్శాలు సమాజానికి మార్గదర్శకం

మల్కాజిగిరి సీపీ బి. సుమతి

మేడ్చల్ -మల్కాజ్ గిరి, అక్టోబర్ 26 శుభోదయ డైనమిక్ ; మహర్షి వాల్మీకి బోధనలు, ఆదర్శాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ అన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకుని . నేరేడ్మెట్‌లోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి భారతీయ సాహిత్యం, సంస్కృతి, సమాజానికి చేసిన అమూల్యమైన సేవలను స్మరించుకున్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకిని ఆదికవిగా పిలుస్తారని, ఆయన రచనలు భారతీయ నాగరికతపై చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, కరుణ, కర్తవ్యనిష్ఠ, నైతిక విలువలను చాటిచెప్పే రామాయణం నేటికీ తరతరాలకు స్ఫూర్తినిస్తోందని తెలిపారు. చెడుపై మంచి సాధించే విజయంతో పాటు సామాజిక సామరస్యం, నైతిక ప్రవర్తన ప్రాముఖ్యతను మహర్షి వాల్మీకి జీవితం, రచనలు తెలియజేస్తాయని అన్నారు. దేశవ్యాప్తంగా వాల్మీకి జయంతిని నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటారని పేర్కొన్నారు. భారతీయ సాహిత్య, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవిస్తూ, మహర్షి వాల్మీకి ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఈ సందర్భంగా సూచించారు.

చెర్లపల్లిలో ప్రమాదకర కూడళ్ల వద్ద బొల్లార్డ్స్ ఏర్పాటు చేసిన కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు



మేడ్చల్--మల్కాజిగిరి: అక్టోబర్ 26 శుభోదయ డైనమిక్; మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, ఎల్బీనగర్ జోన్ ట్రాఫిక్--2 డీసీపీ ఆదేశాల మేరకు కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు చెర్లపల్లి ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే రెండు ప్రాంతాలను గుర్తించారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా రోడ్డు భద్రతా అధికారుల సహకారంతో చెర్లపల్లిలోని అశోక్‌నగర్, గణేష్ కమాన్ కూడళ్ల వద్ద బొల్లార్డ్స్ (ట్రాఫిక్ నియంత్రణ స్తంభాలు) ఏర్పాటు చేశారు.ఌఈ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, కూడళ్ల వద్ద ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడటం లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా వాహనదారులు, పాదచారుల భద్రతను పెంపొందించడంతో పాటు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి:

అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 26 శుభోదయ డైనమిక్ : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను ఎలాంటి జాప్యం లేకుండా, నిబంధనల ప్రకారం తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన నేరుగా వినతులను స్వీకరించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పౌరసరఫరాలు, మున్సిపల్ శాఖలకు సంబంధించిన వివిధ సమస్యలపై మొత్తం 133 దరఖాస్తులు అందాయి.

ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలి జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్ భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొనతం నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాలం నాగయ్య, జిల్లా దివ్యాంగుల సెల్ కన్వీనర్ ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొప్పు లక్ష్మీనారాయణ, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు నందిపాటి హిందూజ, కాలం శైలజ, బుస్సా విమల, కృష్ణవేణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

ప్రివిలేజ్ ట్యాక్స్ పెంపుకు నిరసనగా జిల్లాలో మూతపడిన బార్లు

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 26, సూర్యాపేట : బార్ అండ్ రెస్టారెంట్లపై రాష్ట్ర ప్రభుత్వం ప్రివిలేజ్ ట్యాక్స్ పెంచడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం సూర్యాపేట జిల్లాలో బార్లు బంద్ నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలో ఉదయం నుంచి బార్లు మూతపడ్డాయి..ఈ సందర్భంగా జిల్లా బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ నాయకులు గవ్వ కృష్ణారెడ్డి, రంగరాజు రుక్మారావు లు మాట్లాడుతూ, బార్ అండ్ రెస్టారెంట్ల విషయంలో ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. పన్నులు పెంచడం వల్ల బార్ యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే పెంచిన ప్రివిలేజ్ ట్యాక్స్ను తగ్గించాలని, బార్ యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని కోరారు. నిరసన కార్యక్రమంలో బార్ యాజమాన్యం మోదుగు కృష్ణారెడ్డి, కె హరి ప్రసాద్, మండాది శ్రీనివాస్, రాపర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ఌ

దామోదర్ రెడ్డి ప్రజాసేవ మరువలేనిది

సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

డీసీసీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 26, సూర్యాపేట: దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చరిష్మాటిక్ నాయకుడిగా ప్రజలకు విశేష సేవలందించారని డీసీసీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. ఆయన ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా సేవలందించారని గుర్తుచేశారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఉన్నత విద్యావంతుడని, విదేశాల్లో చదువుకుని అధిక వేతనం వచ్చే ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటున్న సర్వోత్తమ్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో ఇప్పటివరకు 9,096 మంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి అభినందనలు తెలిపారు. నవంబర్ 6 నాటికి 17,500 ఓటరు నమోదులు పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

కోదాడలో రక్షణ వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ ప్రారంభం

ప్రజల్లో ఆర్టీఐ చట్టంపై అవగాహన కల్పించాలి

ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన రాష్ట్ర సమాచార కమిషనర్ విశాల్ భూపాల్

కోదాడ, అక్టోబర్ 26 (శుభోదయ డైనమిక్ వార్త): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కొమరబండ వై-జంక్షన్ వద్ద రక్షణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విశాల్ భూపాల్ రక్షణ వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమాచార హక్కు చట్టం--2005పై అవగాహన కల్పించడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆర్టీఐ కార్యకర్తలు పాల్గొన్నారు. కోదాడకు విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్ విశాల్ భూపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రక్షణ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకురాలు పోలంపల్లి సుజాతకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

మెడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో అనుమతులు లేని క్లినిక్‌లపై డీఎంహెచ్‌ఓ దాడులు

అర్హత లేని వైద్యులతో క్లినిక్‌ల నిర్వహణపై కఠిన చర్యలు: డాక్టర్ కె. ఆనంద్

మెడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 26 శుభోదయ డైనమిక్ : జిల్లాలో అక్రమ వైద్య కార్యకలాపాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ కె. ఆనంద్ ఉప్పల్, రామంతాపూర్, బోడుప్పల్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, పీసీపీఎన్‌డీటీ (గ్రాజూచీఋ) చట్ట నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా రామంతాపూర్‌లోని శ్రీ గాయత్రి సెంటర్‌ను పరిశీలించిన అధికారులు, పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించాలని యాజమాన్యానికి సూచించారు. రికార్డుల నిర్వహణతో పాటు చట్టపరమైన విధానాలను తప్పనిసరిగా అనుసరించాలని ఆదేశించారు. ఉప్పల్‌లోని యూవీ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వహణ తీరును కూడా అధికారులు పరిశీలించారు.

కోదాడ మున్సిపాలిటీ

26వ వార్డులో మురికి కాలువల పూడికతీత పనులు

కోదాడ శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 25 కోదాడ మున్సిపాలిటీ 26వ వార్డులోని వాసుదేవరావు బజారులో మురికి కాలువలను తీయడం మరియు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ , నాలపరాజు విజయ , మాజీ కో-ఆప్షన్ సభ్యులు బాగ్దాద్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు 26వ వార్డులో మురికి కాలువలను పరిశీలిస్తున్న నాయకులు.

కాప్రా విజయ హైస్కూల్లో న్యాయ చైతన్య అవగాహన సదస్సు

మేడ్చల్ -మల్కాజ్ గిరి, అక్టోబర్ 26 శుభోదయ డైనమిక్ ; కాప్రా విజయ హైస్కూల్లో న్యాయ చైతన్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి.ఎస్.ఎల్. ప్రియాంక హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులకు న్యాయ సేవల పథకాలపై అవగాహన కల్పించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వ్యక్తిగత సందేశాలు, వీడియోలు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల అనుమానాస్పద ప్రవర్తనను తల్లిదండ్రులు లేదా పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ నామినేటెడ్ సభ్యుడు బి. సురేష్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరు రాజేశ్వర్, డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు పరిధిలో వరి పొలాల వద్ద మోటార్ల చోరీ.. రైతుల్లో ఆందోళన!

శుభోదయ డైనమిక్ న్యూస్ -- చిలుకూరు, అక్టోబర్ 26: చిలుకూరు గ్రామ పరిధిలో వరి పొలాల వద్ద ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ మోటార్లు చోరీకి గురవుతున్న ఘటనలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. నిన్న రాత్రి ఇద్దరు రైతులకు చెందిన వ్యవసాయ మోటార్లు దొంగతనానికి గురైనట్లు సమాచారం. షేక్ జానీ పాషా, మంకెన వెంకయ్యలకు చెందిన మోటార్లు పొలాల వద్ద నుంచి చోరీకి గురైనట్లు స్థానికులు వెల్లడించారు. ఇప్పటికే విద్యుత్ సరఫరా సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు మోటార్ల చోరీ మరింత భారంగా మారుతోంది. మోటార్లు కొనుగోలు చేసేందుకు, తిరిగి ఏర్పాటు చేసేందుకు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో చోరీల నివారణకు అధికారులు, పోలీసులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, రాత్రి వేళల్లో పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచి, వ్యవసాయ పొలాల వద్ద భద్రతను మెరుగుపరచాలని కోరుతున్నారు. అలాగే రైతులు తమ పొలాల వద్ద మోటార్లు సురక్షితంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ సమస్యలతో సతమతమవుతున్న రైతులకు మోటార్ల చోరీలు మరింత ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో, పోలీసులు స్పందించి చోరీలకు అడ్డుకట్ట వేయాలని, దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, రాత్రివేళ పోలీసుల పెట్రోలింగ్‌ను తక్షణమే అమలు చేసి రైతుల ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్

కోదాడ, శుభోదయ డైనమిక్ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోదాడ మండలానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది ఆదివారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి.

కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.30 వేలకుపైగా చెల్లించాలి.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ వర్కర్లుగా గుర్తించాలి.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణతో పాటు కోదాడ మండల నాయకులు వెంకన్న, నాగరాజు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు తమ డిమాండ్ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన కోదాడ మండల గ్రామపంచాయతీ సిబ్బంది.

ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వినతి

నడిగూడెం, అక్టోబర్ 26 (శుభోదయ డైనమిక్ వార్త): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నడిగూడెం మండల చీుఖ× అధ్యక్షుడు కాసాని గోపీనాథ్, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ రియాజ్ తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులకు వివరించి, వాటికి పరిష్కారం లభించేలా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి వేదికను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు.

సూర్యాపేట జిల్లా ఎస్పి కార్యాలయం లో రక్త దాన శిబిరం

శుభోదయ డైనమిక్ న్యూస్, సెప్టెంబర్ 26, సూర్యాపేట : పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్పి వెంట డి.ఎస్పీ. పి .నరసింహ చారి, నాగారం సిఐ నాగేశ్వరరావు, సిఐ లు రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు ప్రవీణ్, జానయ్య, ఎస్ఐ లు సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పౌరులు పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ప్రజా సేవలో పోలీస్ ముందుంది అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు, జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మంకు చెందినతల సేమియా, సికిల్ సెల్ సొసైటీ వారు వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తాన్ని సేకరించారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు.

ఈ శిబిరం నందు పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ వారు కలిసి 150 మందికి పైగా రక్తదానం చేశారు

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఏ.ఆర్.డి.ఎస్పి నరసింహా చారి, సిఐ లు రాజశేఖర్, నాగేశ్వరరావు, వెంకటయ్య, రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సంఘం సభ్యులు, స్థానిక పౌరులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదును విస్తృతంగా చేపట్టాలి

కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రుల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి

నడిగూడెం, అక్టోబర్ 26 (శుభోదయ డైనమిక్ వార్త): ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశవపురం, కరివిరాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగులు, ఉద్యోగులు, యువతకు అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న యువతను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తూ, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పాలనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును పెద్ద ఎత్తున చేపట్టాలని, అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను నమోదు చేసుకుని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, మారుతి, ఉపేందర్, కూరాకుల కృష్ణమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, బి. వెంకన్న, విజయ్ బాబు, సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోటు ప్రసాద్, కొల్లు పాపారావు, జలీల్, కాసాని సతీష్, దున్న ప్రవీణ్, లక్ష్మీనరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, పిచ్చయ్య, మారుతి ప్రసాద్, మేకల వీరబాబు, శివకృష్ణ, సుదీప్, జానీ పాషా, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నిరుపేద కుటుంబానికి వి బీ జి రాంజీ పథకంద్వారా పని కల్పించడమే. ప్రధాన లక్ష్యం... సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

శుభోదయ డైనమిక్ న్యూస్ మునగాల అక్టోబర్ 26

నేడు మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామపంచాయతీలో. వి బీ జి రామ్ జి పథకంలో భాగంగా. గ్రామంలో ఫారం ఫాండ్. (నీటికుంట) కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా. ఎలినీనో ప్రభావం వల్ల సరైన వర్షపాతం నమోదు గాక. రైతులు. పంటలు వేయకపోవడంతో గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు పని కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. వి బి జి రాంజీ పథకం ద్వారా పనిలేని నిరుపేద కుటుంబాలకు ఉపాధి కల్పించాలని. 375 రకాల పనులను ప్రవేశపెట్టిందని. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత. ప్రతి పొలానికి పంట కుంట ప్రతి ఊరికి ఊట కుంట నిర్మించుకోవాలని. తద్వారా. ప్రజలకు ఉపాధి కల్పించాలని. ప్రవేశపెట్టిన ఈ పథకంలో. ప్రతి ఒక్కరు. ముందుకు రావాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో గ్రామానికి చెందిన దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు తన వ్యవసాయ భూమిలో నీటి కుంట ను నిర్మించుకోవడానికి ముందుకు రావడంతో అట్టి పనులను ప్రారంభించడం జరిగిందని ఇదేవిధంగా ప్రతి ఒక్క. భూమి ఉన్న రైతు ఇదేవిధంగా ముందుకు వచ్చి. నీటిని ఈ విధంగా. ఒడిసిపట్టే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని.. అదేవిధంగా ప్రతి నిరుపేద కుటుంబానికి పని కల్పించాలని. తద్వారా భూగర్భ జలాలు పెంపొందించుకోవాలని. భవిష్యత్తులో గ్రామంలో ఎలాంటి నీటి సమస్యలు లేకుండా తమ వంతుగా ప్రతి ఒక్కరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో. వీ బీ జి రాంజీ. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య. మరియు రైతు శ్రీ ముడుంబై శేషాచార్యులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

నల్లగొండలో అఖిల భారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయండి

రైతులకు బెల్లంకొండ సత్యనారాయణ పిలుపు

నడిగూడెం, అక్టోబర్ 26 (శుభోదయ డైనమిక్ వార్త): నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగ హక్కుల కోసం పోరాటాలు చేసిన సుమారు వెయ్యి మంది రైతు ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొననున్నారని తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులంతా మహాసభల్లో భాగస్వాములై వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే లతీఫ్ బాబు, అనంతల కృష్ణయ్య, తిరుపతిరెడ్డి, వెంకన్న, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు

నేరేడుచర్ల,శుభోదయ డైనమిక్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం నాలుగు దరఖాస్తులు అందినట్లు ఎంపీవో నాగరాజు తెలిపారు.వచ్చిన నాలుగు దరఖాస్తులు హౌసింగ్ శాఖకు సంబంధించినవని, అన్నీ లాల్ లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధి నుంచి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 22 మంది అధికారులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడిగా ఆర్. శ్రీనయ్య

ప్రధాన కార్యదర్శిగా బి. అక్కయ్య బాబు ఏకగ్రీవ ఎన్నిక

నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) నేరేడుచర్ల మండల మహాసభలు ఆదివారం స్థానిక శ్రీ అంజలి హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి కె. బాలసైదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్. సాంబయ్య ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

నూతన మండల కమిటీ వివరాలు:

అధ్యక్షుడు: ఆర్. శ్రీనయ్య
ప్రధాన కార్యదర్శి: బి. అక్కయ్య బాబు
ఉపాధ్యక్షులు: వై. జానయ్య, ఎస్‌డీ. హుష్రూన్
కోశాధికారి: వి. వరప్రసాద్
ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్: ఎన్. వెంకటేశ్వర్లు
కార్యదర్శులు: వి. శ్రీనివాసరావు, ఏ. అన్నపూర్ణ, బి. మంజుల, వి. రవీందర్ రెడ్డి, బి. వెంకటేశ్వరరావు
ఆడిటర్: కె. వెంకటేశ్వరరావు
విఓటిటి కన్వీనర్: వై. రామానుజం
అకడమిక్ సెల్ కన్వీనర్: ఎండీ. రషీద్ ఖాన్
మహిళా కన్వీనర్: ఎండీ. మజీదా బేగం
సాంస్కృతిక విభాగం కన్వీనర్: పి. వెంకటేశ్వర్లు
క్రీడల విభాగం కన్వీనర్: ఎం. యాదగిరి

ఈ మహాసభల్లో ఎల్. శ్రీనివాసరావు, ఎన్. నరసింహారావు, సీహెచ్. వెంకటేశ్వరరావు, టి. రాఘవరెడ్డి, కె. శ్రీనివాస్, ఎం. చంద్రమౌళి, బి. వెంకట నరసయ్య, జి. రామారావు, డి. సైదమ్మ, బి. జైహింద్, బి. నాగరాజు, ఎం. గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

మాకూ కావాలి ఓ జాబ్ కార్డు!

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు, వ్యవసాయ పనులు తగ్గుతాయన్న ఆందోళన గ్రామీణ ప్రజలను ఉపాధి హామీ పనుల వైపు మళ్లిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం జీరాంజీ పథకం కింద కొత్త జాబ్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టింది. ఈ ప్రక్రియకు గ్రామీణ కుటుంబాల నుంచి స్పందన లభిస్తోంది. ఈ నెల ప్రారంభం నుంచి కొత్త జాబ్ కార్డుల కోసం 2,25,302 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ఇప్పటివరకు 39,188 కుటుంబాలకు కార్డులు జారీ చేసినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటి ద్వారా 1,90,184 మంది లబ్ధి పొందనున్నారు. వర్షా భావ పరిస్థితుల కారణంగా పంటల సాగు తగ్గితే వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. యాసంగి సాగుపైనా అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో గ్రామీణులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడంపై దృష్టి సారించింది.

కొత్త కార్డుల కోసం భారీగా దరఖాస్తులు

18 ఏళ్లు నిండినా ఇప్పటివరకు జాబ్ కార్డులు పొందని వారికి కొత్తగా కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గ్రామాల్లో చాటింపు వేయించి పంచాయతీ కార్యదర్శుల ద్వారా దరఖాస్తులను ఆహ్వానించారు. రాష్ట్రంలోని 12,760 గ్రామాల నుంచి 2,25,302 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. ఇప్పటివరకు జారీ చేసిన కార్డుల్లో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 2,800 కుటుంబాలకు కార్డులు అందినట్లు సమాచారం. ఆదివాసీ, గిరిజన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో కొత్త కార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. కొత్తగా జారీ చేస్తున్న కార్డులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 52,51,582 కుటుంబాలకు చెందిన సుమారు 1.02 కోట్ల మంది జాబ్ కార్డులు పొందినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్

జీరాంజీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను విస్తృతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కూలీల సమీకరణ, పనుల కేటాయింపు, పనుల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు నిర్ణయించాయి. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మేట్లను ఎంపిక చేయాలని జిల్లాల గ్రామీణాభివృద్ధి అధికారులకు ఆదేశాలు జారీ చేశాయి. ప్రస్తుతం గ్రామాల్లో కూలీలను గుర్తించడం, పనులకు తీసుకెళ్లడం వంటి బాధ్యతలను క్షేత్ర సహాయకులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ అర్హులైన వారందరికీ అవసరమైన స్థాయిలో ఉపాధి అందడం లేదని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో మేట్ల నియామకంతో పనుల నిర్వహణను మరింత సమర్థంగా చేపట్టాలని నిర్ణయించారు. ఎంపిక చేసిన మేట్ల వివరాలను జిల్లాల వారీగా నివేదించాలని, వారి విధులు, బాధ్యతల పై మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇవ్వాలని అధికారులు సూచించారు.

వర్షాభావ పరిస్థితులతో ఉపాధిపై ఆశలు

ఈ సీజన్‌లో తగిన వర్షాలు కురవకపోతే వ్యవసాయ పనులకు ఆటంకం కలగడంతో పాటు భూగర్భ జలమట్టాలు పడిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామీణ

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA